క్లుప్తంగా

తెయూ అభివృద్ధికి కృషిచేయాలి



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ అభివృద్ధి కోసం అన్ని విద్యార్థి సంఘాలు కలిసి కట్టుగా కృషి చేయాలని వర్సిటీ పీఆర్‌వో, అసిస్టెంట్ ప్రొఫెసర్ పున్నయ్య సూచించారు. తెయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో సోమవారం పీడీఎస్‌యూ రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థిసంఘాల నాయకులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని వర్సిటీ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలని పేర్కొన్నారు. పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాయకులు దత్తహరి, ప్రసాద్, దినేష్, సూరజ్, ప్రిన్స్, దేవిక, రవీందర్, అక్షయ్, బిందు, అనూష, ప్రవీణ, నవ్య, రాజేష్, నితిన్ పాల్గొన్నారు.

డిగ్రీ మెమోలు అందజేయాలి



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీలో ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ పీజీ కోర్సులు చదువుతూ మూడేళ్లు పూర్తి చేసుకున్న విద్యార్థులకు వెంటనే డిగ్రీ మెమోలు అందజేయాలని ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు కొమిర శ్రీశైలం డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం తెయూ రిజిస్ట్రార్ యాదగిరికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ.. గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదలైనందున డిగ్రీ మెమోలు ఇస్తే వారు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని రిజిస్ట్రార్ దృష్టికి తీసుకెళ్లారు. నాయకులు మహేష్, బానోత్ సాగర్ నాయక్, నవీన్, లక్ష్మణ్, వినయ్, నితీష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టైఫండ్..



తెయూ(డిచ్‌పల్లి): రాష్ట్రంలో న్యాయవిద్యను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థికి రూ.15వేలు స్టైఫండ్‌ను ప్రభుత్వం అందజేయాలని ఎస్‌ఎఫ్‌ఐ లా సబ్‌కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర న్యాయ విద్యార్థుల కన్వెన్షన్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ న్యాయ విద్యార్థుల (లా) రాష్ట్ర కన్వీనర్‌గా తెయూకి చెందిన విద్యార్థి రాచకొండ విగ్నేష్ ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయ విద్యార్థుల సమస్యలపై భవిష్యత్ పోరాటాలకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో 11 తీర్మానాలను ఆమోదించామన్నారు.

వరి పొలాల పరిశీలన



సిరికొండ: మండలంలోని హుస్సేన్‌నగర్ గ్రామంలో ఎండిపోతున్న వరి పొలాలను నిజామాబాద్ రూరల్ ఏడీఏ ప్రదీప్‌కుమార్ సోమవారం పరిశీలించారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడి, వివరాలు తెలుసుకున్నారు. బోర్ల నుంచి నీరు రావడం లేదని దీంతో పంటలు ఎండుతున్నాయని రైతులు ఏడీఏతో ఆవేదన వ్యక్తం చేశారు. ఎండుతున్న పంటలపై కలెక్టర్‌కు నివేదిక అందించనున్నట్లు తెలిపారు. ఏవో వెంకటేష్, ఏఈవో కృష్ణారెడ్డి, రైతులు మనోహర్, సంతోష్‌రెడ్డి, రాజేశ్వర్ పాల్గొన్నారు.

వీరసావర్కర్‌కు ఘన నివాళి



ఖలీల్‌వాడి: జిల్లా కేంద్రంలోని బార్ అసోసియేషన్, న్యాయవాది పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం స్వాతంత్య్ర సమరయోధుడు వీర సావర్కర్ వర్ధంతి సందర్భంగా స్మృతిదివాస్ నిర్వహించారు. ఈసందర్భంగా అసోసియేషన్ సభ్యులు సావర్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అధ్యక్షుడు దేవిదాస్ చందక్ మాట్లాడుతూ.. స్వాతంత్య్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు సావర్కర్ అని అన్నారు. వారిని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు. న్యాయవాదులు రాజ్‌కుమార్ సుబేదార్, జగన్ మోహన్ గౌడ్, బిట్ల రవి, ఉదయ్‌కృష్ణ, వసంతరావు, శరత్ చంద్ర, పిల్లి శ్రీకాంత్, కేశవరావు, నారాయణ, గోవర్ధన్,రాజు వెంకటేష్, నారాయణదాసు, తదితరులు పాల్గొన్నారు.

నిద్రావస్థలో టౌన్ ప్లానింగ్

నగరంలోని ప్రభుత్వ భూముల పర్యవేక్షణ, నగరంలో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి సహా పలు పనులను టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్వహించాల్సి ఉంటుంది. కానీ సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయకపోవడం, విధుల్లో నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయి. అయినా అధికారులు నిద్రమత్తు వీడటం లేదు.



కంఠేశ్వర్ బైపాస్ చౌరస్తాలో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమి

- నగరంలో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములు
- చోద్యం చూస్తున్న అధికారులు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని ప్రభుత్వ భూములు కబ్జాకు గురవడంతోపాటు, అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. వీటిపై పర్యవేక్షణ చేయాల్సిన మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు చోద్యం చూస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ఇటీవల జరిగిన మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో బీజేపీ కార్పొరేటర్లు నిరసన వ్యక్తం చేశారు. అయినా అధికారుల తీరు మారడం లేదు.

ఇదీ పరిస్థితి..

నగరంలో 60 డివిజన్లు ఉన్నాయి. వీటి పరిధిలో ప్రభుత్వ భూములు కోకొల్లలుగా ఉన్నాయి. ప్రధాన చౌరస్తాలో సైతం ప్రభుత్వ భూములు కబ్జాదారుల చేతిలో బందిగా ఉంటున్నాయి. ముఖ్యంగా నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ చౌరస్తాలో ప్రభుత్వ భూమి సుమారు 200గజాల వరకు ఉంది. ఇట్టి భూమిలో గతంలో పలువురు అక్రమంగా షెడ్లు వేసి వ్యాపారం చేసుకున్నారు. రోడ్డు వెడల్పులో భాగంగా మున్సిపల్ అధికారులు వెళ్లి వాటిని తొలగించేశారు. గత కొన్ని నెలలుగా అట్టి స్థలం ఖాళీగా ఉంది. ప్రస్తుతం ఓ మాజీ కార్పొరేటర్, బ్యాంకు వాల్యువార్ నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ చౌరస్తాలో రూ. 2కోట్ల ప్రభుత్వ భూమిపై కన్నేసి కబ్జా చేయడానికి బోరుబావి తవ్వించారు. అలాగే ఓ గుడిసె కూడా వేయించారు. ఈవిషయమై స్థానికులు సంబంధిత అధికారులకు ఫోన్లు చేసి చెప్పినా ఆ వైపు వెళ్లడం లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కొంతమంది అధికారులే అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారంటూ మండిపడ్డారు.

అధికారుల తీరుపై నిరసన



ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్నా మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు తమకేమిపట్టనట్లు వ్యవహరిస్తున్నారని బీజేపీ కార్పొరేటర్లు ఆరోపిస్తున్నారు. ఇటీవల మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో అధికారుల తీరుపై నిరసన చేపట్టారు. ఎన్నిసార్లు ఫోన్లు చేసి చెప్పినా ఆ వైపు వెళ్లలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. కోట్లు విలువైన భూమి కబ్జాకు గురవుతున్నా సంబంధిత అధికారులు మౌనంగా ఉండడంపై పలు అనుమానాలకు తావిస్తుందని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అక్రమార్కులకు అధికారుల అండ



ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. బ్యాంకు వాల్యువార్ ప్రభుత్వ భూమిలో బోరుబావి తవ్విస్తున్న విషయాన్ని అధికారులకు చెబితే నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఇదే విషయాన్ని మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో నిలదీస్తే కమిషనర్ పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. టౌన్‌ప్లానింగ్ అధికారులే అక్రమార్కులను ప్రోత్సహిస్తున్నారు. ఇప్పటికైనా అధికారుల్లో మార్పు రావాలి.

– న్యాలంరాజు, బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్

ఆలయాల అభివృద్ధికి కృషి

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే భూపతిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బాడ్సి గ్రామంలో సోమవారం గణపతి సహిత పార్వతీపరమేశ్వర నవగ్రహ ఆలయం ప్రతిష్ఠాపన ముగింపు ఉత్సవాలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేకు వేద పండితులు తీర్థప్రసాదాలు అందజేసి, ఆశీర్వదించారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు చేశారు. అనంతరం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి పంటలు బాగా పండాలని భగవంతుడిని కోరుకున్నట్లు తెలిపారు. ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తానని హామీనిచ్చారు. మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, నాయకులు ముప్ప గంగారెడ్డి, వెల్మ భాస్కర్‌రెడ్డి, కెతావత్ యాదగిరి, రాజారెడ్డి, మొచ్చ శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గంగాధర్ యాదవ్, గ్రామాభివృద్ధి, ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

మంచిప్పలో భూమిపూజ..

మంచిప్పలో సేవాలాల్ మహరాజ్, దుర్గామాతా ఆలయాల నిర్మాణానికి ఎమ్మెల్యే భూపతిరెడ్డి భూమిపూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యేకు గిరిజన నాయకులు విల్లును బహుకరించారు. అంతకుముందు నృత్యాలతో గిరిజన మహిళలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. నాయకులు యాదగిరి, దేవా శంకర్, వెంకట్రాం పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదవాలి



నిజామాబాద్‌అర్బన్: విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివి, మంచి భవిష్యత్‌ను ఏర్పాటు చేసుకోవాలని జిల్లా జడ్జి కుంచాల సునీత పేర్కొన్నారు. నగరంలోని రవి పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవం సోమవారం శ్రావ్యగార్డెన్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి జడ్జి ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. విద్యార్థుల ప్రతిభకు అనుగుణంగా ప్రోత్సాహం అందించాలన్నారు. డీఈవో దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యాబోధనతో పాటు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ఎంతో ఉపయోగకరమన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఎంతగానో అలరించాయి. పాఠశాల కరస్పాండెంట్ సరళమహేందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ శ్యామ్ పాల్గొన్నారు.



సంక్షిప్తం

ఘనంగా రామకృష్ణ విద్యానికేతన్ వార్షికోత్సవం



నిజామాబాద్ సిటీ: నగరంలోని రామకృష్ణ విద్యానికేతన్ 32వ వార్షికోత్సవం సోమవారం స్థానిక రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ హాజరై, మాట్లాడారు. రాముడి జీవితం మానవాళికి ఆదర్శమన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. కరస్పాండెంట్ సముద్రాల శ్రీనివాస చారి, ప్రిన్సిపల్ శశిరేఖా, డైరెక్టర్లు మధుసూదనాచార్య, మాధురి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

సిరికొండ: మండల కేంద్రానికి చెందిన బాబురావు ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందగా అతడి కుటుంబ సభ్యులను బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్ సోమవారం పరామర్శించారు. రాజేశ్వర్‌రెడ్డి, పద్మారెడ్డి, గంగారెడ్డి, రంజిత్‌రెడ్డి, బాబురావు, సాయాగౌడ్, సంజీవ్‌రెడ్డి, రామకృష్ణ, శ్రావణ్‌రెడ్డి, సతీష్, మారుతి తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఇందల్వాయి/జక్రాన్‌పల్లి: ఇందల్వాయి మండలంలోని నల్లవెల్లి గ్రామంలో, జక్రాన్‌పల్లి మండలంలోని తొర్లికొండలో సోమవారం సీసీ రోడ్డు పనులను ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. సాయరెడ్డి, వినోద్, రవి, గంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, గంగారం, రాజన్న, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

టైలరింగ్ సర్టిఫికెట్ల అందజేత

ఇందల్వాయి: మండలంలోని గన్నారంలో ఇటీవల అక్షయ ఇన్‌స్ట్యూట్ ఆధ్వర్యంలో మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చారు. సోమవారం వారికి సర్టిఫికెట్లను ఇన్‌స్ట్యూట్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ భూపాల్ అందజేశారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసోసియేషన్ రూపొందించిన వాల్ పోస్టర్లను సోమవారం గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపాల్ రాంమోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. సంఘం నాయకులు పాల్గొన్నారు .

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

మోపాల్: మండలంలోని కంజర్, నర్సింగ్‌పల్లి ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలల విద్యార్థులకు ఆయిల్ అండ్ న్యాచురల్ కార్పొరేషన్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం బ్యాగులు, స్టాండ్‌ను బీజేపీ మండల అధ్యక్షుడు ద్యాప రవి అందజేశారు. ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

శివాజీ మహరాజ్ విగ్రహ ఆవిష్కరణ

డిచ్‌పల్లి: మండలంలోని రాంపూర్ గ్రామంలో శివాజీ మహరాజ్ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం శివాజీ మహరాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆర్‌ఎస్‌ఎస్ ప్రచారక్ శివకుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి

జక్రాన్‌పల్లి: పద్మశాలీలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు బిజ్జు దత్తాద్రి స్పష్టం చేశారు. మండలంలోని బ్రాహ్మణ్‌పల్లిలో సోమవారం సంఘ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. అనంతరం నూతన జిల్లా కార్యవర్గాన్ని సత్కరించారు. సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

పీఆర్సీని ప్రకటించాలి



నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీని వెంటనే ప్రకటించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్–రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు డిమాండ్ చేశారు. నగరంలోని సంఘ కార్యాలయంలో సోమవారం డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించారు. రామ్మోహన్‌రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం నూతన డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శిర్ప హనుమాండ్లు, కార్యదర్శిగా ప్రసాద్‌రావు, కోశాధికారిగా రాధా కిషన్ ఎన్నికయ్యారు. ఈపీఎల్ నారాయణ, మదన్ మోహన్, దత్తాత్రేయరావు, సుదర్శన్ రావు, జార్జ్, దీన సుజన పాల్గొన్నారు.

సమాచారం..

నేడు డిచ్‌పల్లి సొసైటీ చైర్మన్ ఎన్నిక

డిచ్‌పల్లి: రాష్ట్ర సహకార ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు డిచ్‌పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) చైర్మన్ ఎన్నిక మంగళవారం నిర్వహించనున్నట్లు సొసైటీ సీఈవో కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు సొసైటీ సభ్యులకు నోటీసులు జారీ చేశామని ఆయన తెలిపారు. ఎన్నికల అధికారిగా సత్యనారాయణరావు వ్యవహరిస్తారని తెలిపారు. సొసైటీ చైర్మన్‌గా పని చేసిన గజవాడ జైపాల్‌పై సభ్యులు అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టడంతో ఆయన తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో ఈ నెల 9న సొసైటీ వైస్‌చైర్మన్ కుమ్మరి గంగారాం ఇన్‌చార్జి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం సొసైటీ సభ్యులతో సమావేశం నిర్వహించి చైర్మన్‌ను ఎన్నుకోనున్నారు. యానంపల్లికి చెందిన సొసైటీ డైరెక్టర్ రాంచందర్‌గౌడ్ చైర్మన్‌గా ఎన్నికయ్యే అవకాశం ఉంది.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని శంకర్ భవన్ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం నందు పాఠశాల, అగస్త్య ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. అలాగే డ్రాయింగ్ కాంపిటీషన్, ఎస్సే రైటింగ్, సింగింగ్, రంగోలి తదితర పోటీలు నిర్వహించారు. విద్యార్థులు తయారుచేసిన ప్రదర్శనలను ఉపాధ్యాయులు సందర్శించి, అభినందించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎంఈవో రామారావు, ఇన్‌చార్జి హెచ్‌ఎం సురేష్, జిల్లా సైన్స్ అధికారి గంగాకిషన్, మల్లేశం, ఉమా రాజయ్య, శ్రీదేవి పాల్గొన్నారు.

పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

ఖలీల్‌వాడి: రైతులు కష్టపడి పండించిన పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఐ, ఏఐకేఎస్ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం నిజామాబాద్ రైల్వేస్టేషన్ ఎదుట కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షుడు రాజిరెడ్డి, నాయకులు రంజిత్, రఘురాం, హనుమాండ్లు ఉన్నారు.

నేటి చిత్రం..



పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన బస్‌షెల్టర్లు

నిరుపయోగంగా బస్ షెల్టర్లు

నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రయాణికుల కోసం ఆర్టీసీ అధికారులు బస్‌షెల్టర్లు ఏర్పాటు చేశారు. కానీ బస్సు షెల్టర్ ఒక ప్రదేశంలో, బస్సులు నిలపడం మరో ప్రదేశంలో జరగడంతో ప్రయాణికులు షెల్టర్‌లో ఉండటంలేదు. దీంతో అవి నిరుపయోగంగా మారాయి. అలాగే కొన్ని బస్‌షెల్టర్లు యాచకులకు అడ్డాగా మారగా, మరికొన్నింటిలో వ్యాపారాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికైన ఆర్టీసీ అధికారులు స్పందించి బస్‌షెల్టర్లను వినియోగంలోకి తీసుకరావాలని ప్రజలు కోరుతున్నారు.

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

ఆధ్యాత్మికం

కొనసాగుతున్న భక్త మార్కండేయ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



నిజామాబాద్ సిటీ: నగరంలోని కోటగల్లి మార్కండేయ మందిరంలో భక్త మార్కండేయ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం శతాధిక ప్రతిష్ఠాపనాచార్యులు చౌట్‌పల్లి గంగాప్రసాద్ దీక్షితులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేశారు. పద్మశాలి సంఘ ప్రతినిధులు దీకొండ యాదగిరి, పుల్గం హన్మాండ్లు, గుజ్జేటి వెంకటనర్సయ్య, వెంకట్ నర్సయ్య, దాసరి గుండయ్య, బింగి మోహన్, దేవదాస్, రాపెల్లి గురుచరణ్, గుడ్ల భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి కన్యకాపరమేశ్వరి ఆలయంలో మహా కుంభాభిషేక ఉత్సవాలు

నిజామాబాద్ సిటీ: నగరంలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం (కిషన్‌గంజ్)లో నేటి నుంచి మూడురోజుల పాటు మహా కుంభాభిషేక మహోత్సవము నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఈ మహోత్సవానికి కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి స్వామి విచ్చేయనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

నేటినుంచి అనంత పద్మనాభస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



నిజామాబాద్ రూరల్: మండలంలోని మల్కాపూర్(ఎ) లక్ష్మపూర్ గ్రామాల శివారులో ఉన్న శ్రీలక్ష్మీ అనంత పద్మనాభ స్వామి ఆలయం భక్తుల కొంగు బంగారంగా నిలుస్తోంది. అనంత పద్మనాభుడిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఎంతో చరిత్ర కలిగిన అనంత పద్మనాభ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఈనెల 27నుంచి మార్చి 3వరకు కొనసాగనున్నాయి. ఇందుకోసం లక్ష్మాపూర్, మల్కాపూర్(ఎ) గ్రామాల అభివృద్ధి కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వారంపాటు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు తెలంగాణ నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ రాష్ట్రాల నుంచి భక్తులు రానున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సుభాష్‌నగర్: కార్మికుల సమస్యలు పరిష్కరించి, మార్కెట్ యార్డు హమాలీ కుటుంబానికి న్యాయం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య డిమాండ్ చేశారు. నగరంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హమాలీ, చాటా, దడువాయి, గుమస్తాల సంఘాలు బంద్ నిర్వహించి, కమిటీ కార్యాలయాన్ని ముట్టడించాయి. పని చేస్తున్న సమయంలో హమాలీ ఆకస్మికంగా మృతిచెందడంతో వారి కుటుంబానికి న్యాయం చేయాలని నినాదాలు చేశారు. కార్యదర్శి స్పందించి, మృతిచెందిన కార్మికుడి కుటుంబాన్ని ఆదుకుంటామని, ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీనిచ్చారు. దీంతో కార్మికులు ఆందోళన విరమించారు. సంఘ ప్రతినిధులు నర్సింగరావు, హమాలీ, దడువాయి యూనియన్ నాయకులు సాయిలు, నరేష్, శ్రీనివాస్, అంబదాస్, కిషన్‌గౌడ్, రాజు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,150	వెండి (కిలో)	74,300
22 క్యారెట్స్	59,150		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)		
		డ్రెస్స్‌డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	45	60
బెండకాయ	65	80	పచ్చిమిర్చి	40	70
జీరకాయ	60	80	దోసకాయ	25	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
జిర్నినుకాయ	30	60	గోబిగడ్డ	30	50
కాకరకాయ	50	70	గోబిపువ్వు	50	70
వంకాయ	45	65	బీట్‌రూట్	25	50
పాలకూర	20	40	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	60	80
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	60	80
పుదీనా	35	60	చిక్కుడుకాయ	35	60
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	సుందరం మాస్టర్ (తెలుగు) - 11.15, 10.30 భ్రమయుగం (తెలుగు) - 1.50, 7.40 ఈగల్ (తెలుగు) - 4.40
స్క్రీన్-2	ఆర్టికల్ 370 (హిందీ) - 10.40, 4.30 ఊరుపేరు భైరవ కోన (తెలుగు) - 1.45, 10.30, హనుమాన్ (తెలుగు) - 7.30
స్క్రీన్-3	ఆర్టికల్ 370 (హిందీ) - 1.30, 10.30 హనుమాన్ (తెలుగు) - 4.35, సుందరం మాస్టర్ (తెలుగు) - 7.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఆర్టికల్-370 (హిందీ) - 1.00, 7.10, 10.35, సుందరం మాస్టర్ (తెలుగు) - 4.25
స్క్రీన్-2	సిద్ధార్థరాయ్ (తెలుగు) - 1.30, భ్రమయుగం (తెలుగు) 4.40, 10.40, ఊరి పేరు భైరవకోన (తెలుగు)-7.40
స్క్రీన్-3	క్రాక్ జీతేగా తో జీయేగా (హిందీ) - 10.05, 6.35, 9.55, తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతి - 1.25, ఊరి పేరు భైరవకోన (తెలుగు) 3.35
స్క్రీన్-4	ముఖ్యగమనిక (తెలుగు) - 1.05, మస్తు షేడ్స్ ఉన్నయ్‌రా 3.50, హనుమాన్ (తెలుగు) - 6.50, సుందరం మాస్టర్ (తెలుగు) 10.10
దేవి	హనుమాన్ (తెలుగు)
నటరాజ్	క్రాక్ జీతేగా తో జీయేగా (హిందీ)
లలితామహల్	భ్రమయుగం (తెలుగు)
విజయ్	ఊరు పేరు భైరవకోన (తెలుగు)